BHARATH SAMACHAR DIGITAL

21, జూన్ 2026, ఆదివారం

భారత్ సమాచార్

ముగిసిన శ్రీ రేణుక ఎల్లమ్మదేవి వార్షికోత్సవాలు



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: నర్సాపూర్ సమీపంలోని సంగారెడ్డి దారిలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి వార్షికోత్సవాలు శనివారం నాడు ఘనంగా ముగిశాయి.

ఆలయంలో చండి హవనములో దంపతులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఆలయం ఆవరణలో నిర్వహించిన సామూహిక కుంకుమార్చనలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల కోసం ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాత్రి సామూహిక బోనాల కార్యక్రమంలో పట్టణానికి చెందిన గౌడ సంఘం మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar